రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
'తొలి సమయం'
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 235 ఆదివారం 07-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


# "ఆదివాసీల్లో అగ్గి" రాజేసిన లంబాడా లక్ష్మణ్ నాయక్ అనుచిత వ్యాఖ్యలు

" రాజకీయ ప్రజా ప్రతినిధులారా బహుజన మైనార్టీ మేధావులారా. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామికవాదుల్లారా. వివిధ పొరుగు రాష్ట్రాలైన రాజస్థాన్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి అక్రమ వలస వచ్చి సంఖ్యాబాలాన్ని ఇబ్బడి ముబ్బడిగా పెంచుకున్న లంబాడాల చెర నుండి అమాయకపు ఆదివాసీలను కాపాడాలని ఆదివాసి విద్యా ఉద్యోగ సంఘాలు తరుపున ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ కోరారు"

- " మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక, రాష్ట్రాల అక్రమ వలసల, తప్పుడు లెక్కల ఓట్ బ్యాంక్ తో పార్టీల ప్రతినిధులకు సవాల్ గా మరిన లంబాడాలు ఆరోపిస్తున్న ఆదివాసీ సంఘాల ఆరోపణ..
- రాజకీయ ప్రజాప్రతినిధుల్లారా,బహుజజన, మైనారిటీ ప్రజాలారా, ఈ క్రిమినల్ ట్రైబ్స్ నుండి అమాయక ఆదివాసీలను కాపాడండి అంటున్న, విద్యా,ఉద్యోగ, నిరుద్యోగ ఆదివాసీ సంఘాలు.
- -1961 సంవత్సరంలో 96 వేల ఉన్న లంబాడీల సంఖ్య, 1971 నాటికి లక్ష 32వేల పై చిలుకు, సమగ్ర కుటుంబ సర్వే సుమారు 36 లెఖలు జనాభా సంఖ్యను పెరుగడం అక్రమం, అశాస్త్రియం, అంటూ ఆరోపిస్తున్న ఆదివాసీలు..





# రూ.2.32 కోట్లు పలికిన గణనాథుని లడ్డు

నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ. 2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్ లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాధుని లడ్డు వేలంపాట అందరి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్కడ గణపతి లడ్డు వేలంపాటలో రూ. 1.87 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ. 2.32 కోట్లు పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటుచేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్దులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.


# ఈకెవైసి తప్పనిసరి



# "లంబాడాల చెరనుండి విముక్తి"కోసం అధివాసీ 9 తెగలు ఐక్యం కావాలి

"ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించే వరకు 9తెగల ఆదివాసీలు అనివార్యంగా ఐక్యం కావాలని ఆదివాసి9 తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ ఆదివాసీలకు పిలుపు నిచ్చారు .ఆదిలాబాద్ జిల్లాలోని స్వర్గీయ సిడం శంభు దాదా పవిత్ర భూమి, ఉట్నూరు మత్తడి గూడలో ఆదివాసి అస్తిత్వం కోసం సమాలోచనలో భాగంగాబిజిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రామకృష్ణ మాట్లాడుతూ.. ఆదివాసీల బ్రతుకులు ప్రశ్నార్థకమవుతున్న సమయంలో ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు మెట్లు ఎక్కడాన్ని జీర్ణించుకోలేని లంబాడాలు ఆదివాసి ప్రజా ప్రతినిధులు సోయం బాబూరావు. తెల్లం వెంకట్రావులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దిష్టిబొమ్మల దహనానికి పూనుకున్నారని అన్నారు, సుప్రీం కోర్టులో మనం గెలుస్తున్నామన్న నిజాన్ని గమనించిన లంబాడాలు హైరానా పడుతూ ముఖ్యమంత్రి దగ్గర కూర్చొని లాబీలకు తెరతీస్తున్నారని అన్నారు"

# నాపై ఆరోపణలు వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నా



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సాధనలో నా ని బద్ధత అందరికీ తెలుసు అని, ఉ ద్యమం నుంచి 25 ఏళ్లుగా తన ప్రస్థానం తెరిచిన పుస్తకమని మా జీ మం త్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌పేర్కొన్నారు. ఇటీవల తనపైనా, పార్టీపైనా కొందరు ఆరోపణలు చేశారని, అయితే అవి ఎం దుకు చేశారో, ఎవరి లబ్ధికోసం చేశారో వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నానని పేర్కొన్నారు. లండన్ ప ర్యటన ముగించుకుని శనివారం ఉదయం హరీష్‌రావు హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల ఎంఎల్‌సి కవిత తనపై చేసిన వ్యాఖ్యలపై హరీష్‌రావు స్పందించారు. కెసిఆర్ గత పదేళ్లుగా నిర్మించిన ఒక్కో వ్యవస్థను

- "200సంవత్సరాల బ్రిటిష్ ప్రభుత్వం నుండి దేశానికి స్వతంత్ర్యం రావడానికి, ఆంధ్ర వలస పాలన నుండి తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమానికి మన ఆదివాసీ యోధులే స్ఫూర్తి గా నిలిచారు
- లంబాడాలు అబద్దాలతో ఇంకా ఎస్టీ జాబితాలో కొనసాగాలని చేస్తున్న కుట్రలు సాగనియ్యొద్దు
- సైబర్ నేరాలు, ఆర్థికనేరాలు, పేపర్ లీకేజీలు ఎక్కడ ఎటువంటి కుంభకోణాల లాంటి ఘటనలు జరిగినా వాటి మూలాలు ఎక్కడివో అందరికీ తెలిసిందే...
- ఆదివాసి 9 తెగల ఆదివాసీ సమన్వయ కర్త, కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ కోయ చుంచు రామకృష్ణ



# "ఆదివాసీల్లో అగ్గి" రాజేసిన లంబాడా లక్ష్మణ్ నాయక్ అనుచిత వ్యాఖ్యలు

**" రాజకీయ ప్రజా ప్రతినిధులారా బహుజన మైనార్టీ మేధావులారా. వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ప్రజాస్వామికవాదుల్లారా. వివిధ పొరుగు రాష్ట్రాలైన రాజస్థాన్ మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి అక్రమ వలస వచ్చి సంఖ్యాబాలాన్ని ఇబ్బడి ముబ్బడిగా పెంచుకున్న లంబాడాల చెర నుండి అమాయకపు ఆదివాసీలను కాపాడాలని ఆదివాసి విద్యా ఉద్యోగ సంఘాలు తరుపున ఆదివాసి 9 తెగల సమన్వయకర్త చుంచు రామకృష్ణ కోరారు"**

- " మహారాష్ట్ర, రాజస్థాన్, కర్ణాటక, రాష్ట్రాల అక్రమ వలసల, తప్పుడు లెక్కల ఓట్ బ్యాంక్ తో పార్టీల ప్రతినిధులకు సవాల్ గా మరిన లంబాడాలు ఆరోపిస్తున్న ఆదివాసీ సంఘాల ఆరోపణ..
- రాజకీయ ప్రజాప్రతినిధుల్లారా,బహుజజన, మైనారిటీ ప్రజాలారా, ఈ క్రిమినల్ ట్రైబ్స్ నుండి అమాయక ఆదివాసీలను కాపాడండి అంటున్న, విద్యా,ఉద్యోగ, నిరుద్యోగ ఆదివాసీ సంఘాలు.
- -1961 సంవత్సరంలో 96 వేల ఉన్న లంబాడీల సంఖ్య, 1971 నాటికి లక్ష 32వేల పై చిలుకు, సమగ్ర కుటుంబ సర్వే సుమారు 36 లేఖలు జనాభా సంఖ్యను పెరుగడం అక్రమం, ఆశాస్త్రియం, అంటూ ఆరోపిస్తున్న ఆదివాసీలు..








**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ / భద్రాచలం సెప్టెంబర్ 5:**
భద్రాచలం జిల్లా కేంద్రంలోని హరిత హోటల్లో ఆదివాసీ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో కల్లూరి జయబాబు అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త , కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ.. ఏజెన్సీలో ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై గౌరవ సుప్రీం కోర్టును ఆశ్రయించిన ఆదివాసి ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీ సోయం బాబు రావు, శాసనసభ్యులు తెల్లం వెంకట్రావుల పై లంబాడా ప్రభత్వ ఉద్యోగి లక్ష్మణ్ నాయక్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని నిప్పులు చెరిగారు.. 1976లో ఇందిరాగాంధీ మెదక్ జిల్లాలో తమ విజయం కోసం లంబాడాల ఓటు బ్యాంక్ దృష్ట్యా %ఐచీ% హోదాలో విద్యా కోసం వెసులు బాటు నిస్తూ రెండు శాతం రిజర్వేషన్ కల్పించింది అన్నారు. ఆ వెసులుబాటును ఉపయోగించుకొని అక్రమంగా ఎస్టీ జాబితాలో ఎక్కించుకొని ఫిఫ్త్ షెడ్యూల్లో ఉన్న గిరిజనుల పొట్ట కొడుతున్నారని ఆరోపించారు.( టి సి ఆర్ టి )గిరిజన సంక్షేమ శాఖ ట్రైబల్ రీసెర్చ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూషన్ సెన్సెస్ నివేదికను అనుసరించి. 1961 లో లంబాడాలా సంఖ్య 96,174 ఉండగా, 1971 సంవత్సరానికి గాను లక్ష 32 వేల పైచిలుకు పెరగడం ఆశాస్త్రీయం అక్రమం అని ప్రశ్నించారు. అదేసంక్య 1981 నాటికి 11,58,342 కు తర్వాత 2001నాటికి 20 లక్షల 70 వేల పైచిలుకు పెరిగారు అన్నారు సమగ్ర కుటుంబం సెర్వే ప్రకారం 35 లక్షలకు పెరిగారని ఇది ఎలా సాధ్యం అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తూనే. అక్రమంగా పెరిగిన లంబాడాల సంఖ్య బహుజన కులాల మనుగడకు ప్రమాదం పొంచి ఉన్నదని అన్నారు. మొత్తం లంబాడాల సంఖ్య 60 లక్షలకు చేరుకున్నదని తప్పుడు లెక్కలతో తప్పుడు సంఖ్యాభలం, తప్పుడు అక్రమ ఓట్ బ్యాంక్ తో అహంకారం ప్రదర్శిస్తున్నారని అన్నారు. మొత్తం రాజకీయ పార్టీలు, అధికార, ప్రజాప్రతినిధులు సి ఏం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రధాని మోడీని కూడా లెక్క చేయకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని, రాష్ట్రం మొత్తంగా అన్ని నియోజక వర్గాల్లో మా బలం ఉన్నదని, న్యూ సెన్స్ కు పాల్పడుతున్నారని దిష్టి బొమ్మలను దహనం చేస్తున్నారని అన్నారు.మూల ఆదివాసీ అడిబిడ్డ, మొదటి మహిళ అవకాశాంగా మంత్రి గా కొన



సాగుతున్న దనసరి సీతక్కకు కూడ హెచ్చరికలు చేస్తున్నారని అన్నారు. చివరకు అంబేద్కర్,జనాభా సిద్ధాంత కర్త హైమన్ డ్వార్ఫ్ ను కూడా తులనాడు తున్నారని అన్నారు.
ఆదివాసి మొదటితరం కొద్దిమంది విద్యావంతులు ఉపాధ్యాయులు గా, ఇంజనీర్లుగా పోలీస్ ఆఫీసర్లుగా డాక్టర్స్ గా రిటైర్మెంట్ దశకు చేరుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రెండవ తరం ఆదివాసీలుగా ఉద్యోగాలున్న మేము కూడా రిటైర్మెంట్ కు సమీపంలో ఉన్నామని అన్నారు. ఫిఫ్త్ షెడ్యూల్లో ఆదివాసీల విద్య వైద్య ఉద్యోగ అవకాశాలను లంబాడాలు అక్రమంగా కొల్లగొడుతున్నారని, ఆదివాసి యువతరం నిర్వీర్యం అయిపోతుందని అన్నారు, భవిష్యత్ తరాల బ్రతుకులు ప్రశ్నార్ధకమవుతున్నాయని అన్నారు తెలంగాణలో ఎక్కడ క్రైమ్ జరిగిన, ఆర్థిక దోపిడీ జరిగినా లంబాడాల పాత్ర లేని చోటులేదని ఆరోపణ చేస్తూ ఆధారాలతో సహా వేదిక పై ప్రదర్శించారు. మొత్త బహుజన కులాల ఉనికి కి కూడా ప్రమాదం గా తయారు అయ్యారని ఆరోపించారు. రాజకీయ, ప్రజా ప్రతినిధులు, అధికార, అనధిరులు, బహుజన ప్రజాసంఘాల ప్రతినిధుల, ప్రజాస్వామిక మేధావుల్లారా, అమాయక ఆదివాసీలను కాపాడండి అని చుంచు రామకృష్ణ కోరారు.అనంతరం జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్%ూ

అడగ్గా..కచ్చితంగా అని ట్రంప్ బదులిచ్చారు. ' నేను ఎప్పుడూ అదే కోరుకుంటా. ప్రధాని మోడీతో నేను ఎప్పుడూ స్నేహంగానే ఉంటాను. ఆయన గొప్ప ప్రధాని. కానీ ప్రస్తుత సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు. భారత్ అమెరికా మధ్య ప్రత్యేకమైన సంబంధం ఉంది. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ' అని సమాధానమిచ్చారు. ఇటీవల మోడీ అమెరికాలో పర్యటించిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేశారు. అంతకు ముందు భారత్, రష్యాలను అమెరికా కోల్పోయిందని, అవి రెండూ చైనా చీకటి వలయంలో చిక్కుకున్నాయని, ట్రంప్‌ట్రూత్ సోషల్‌లో వ్యాఖ్యానించారు. భారత ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ కలిసి ఉన్న ఫోటోను కూడా పంచుకున్నారు. ఆ మూడు దేశాలు సుదీర్ఘ, సుసంపన్న భవితవ్యం కలిగి ఉండాలని కోరుకుంటున్నట్టు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రష్యా ఉత్తరకొరియాలతో కలిసి చైనా తమపై కుట్ర పన్నుతున్నట్టు ఉందని ఆయన ఆరోపించారు.'
'అధికారం లోకి వస్తే ఒక్క రోజులోనే రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేస్తా ' అధ్యక్ష ఎన్నికల సమయంలో ట్రంప్ పదేపదే చెప్పిన మాట ఇది. అయితే ఆ హామీని తాను నెరవేర్చలేకపోతున్నానని ట్రంప్ తాజాగా అంగీకరించారు. ఆ యుద్ధం ఆపడం చాలా ఈజీ అనుకున్నానని, కానీ తన హయాంలో చూసిన అత్యంత క్లిష్టమైన ఘర్షణ ఇదేనని వ్యాఖ్యానించారు. అమెరికా కాంగ్రెస్ సభ్యులకు ట్రంప్ వైట్‌హౌస్‌లో ప్రత్యేక విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రపంచ వ్యాప్తంగా ఏడు సుదీర్ఘ యుద్ధాలను తాను ఆపానని మరోసారి అన్నారు. అయితే రష్యాఉక్రెయిన్ యుద్ధాన్ని మాత్రం ఆపలేకపోయానని తెలిపారు.2023 జీ 20 శిఖరాగ్ర సదస్సును మియామి లోని తన సొంత గోల్ఫ్ రిసార్ట్‌లో నిర్వహించనున్నట్టు ట్రంప్ ప్రకటించారు. వచ్చే ఏడాది డిసెంబరులో ఈ సమ్మిట్ జరగనుంది. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్‌ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్ గా మార్చే ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు.

**ట్రంప్ వ్యాఖ్యలను అభినందించిన మోడీ**

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తాజా వ్యాఖ్యలపై భారత ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ట్రంప్ భావాలను , ఇరుదేశాల సంబంధాలపై సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఓ న్యూస్ ఏజెన్సీ ప్రచురించిన కథనంపై మోడీతన ఎక్స్ ఖాతా నుంచి స్పందించడం గమనార్హం. తనను గొప్ప ప్రధాని అంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోడీ స్పందించారు. ట్రంప్ భావాలను, ఇరు దేశాల సంబంధాలపై సానుకూల దృక్పథాన్ని అభినందిస్తున్నట్టు తెలిపారు. భారత్, అమెరికా మంచి భవిష్యత్తు , వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు.

## బాలాపూర్ లడ్డు@35లక్షలు

/బాలాపూర్: వినాయకుడి లడ్డుకు ఎంతటి ప్రాధాన్యత, క్రేజీ ఉన్న విషయం తెలిసిందే. వేలు.. లక్షలు, కోట్లు ధరలు పెట్టి గణనాధుడిల డ్డూలను కైవసం చేసుకున్నారు. బండ్లగూడ జాగీరులో రికార్డు స్థాయిలో రూ.2.32 కోట్లు పలకగా, బాలాపూర్ వినాయకుడి లడ్డూను రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. కాగా, కొత్తపేట్‌లో ఓ విద్యార్థి అనూహ్యంగా కేవలం రూ.99కే దక్కించుకోవడం విశేషం.నగర శివార్లలోని రిచ్‌మండ్ విల్లాలో గణనాథుడి లడ్డుకు రికార్డు ధర పలికింది. విల్లా సభ్యులు ఏకంగా రూ.2.32 కోట్లకు లడ్డూను దక్కించుకున్నారు. ఈ గేటెడ్ కమ్యూనిటీలో లడ్డు ధర గతేడాది కన్నా భారీగా పలకడం గమనార్హం. గండిపేట్ మండల పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రిచ్‌మండ్ విల్లాస్‌లో ప్రతి యేడాదిలాగే ఈ ఏడాది సైతం గణనాథుని లడ్డు వేలంపాట అంద రి దృష్టిని ఆకర్షించింది. గత ఏడాది ఇక్క డ గణపతి లడ్డూ వేలంపాటలో రూ.1.87 కోట్లు పలికిన విషయం తెలిసిందే. ఈసారి 10 కేజీల గణపతి లడ్డు వేలం పాటలో అత్యధికంగా రూ.2.32కోట్లు పలికి చరిత్ర సృష్టించింది. వేలం పాటలో కమ్యూనిటీ సభ్యులు ఈ లడ్డును దక్కించుకోవడం మరో విశేషం. వేలం పాట ద్వారా వచ్చే ఈ డబ్బుతో రిచ్‌మండ్ విల్లా ద్వారా ఏర్పాటుచేసిన ట్రస్టు తరపున ప్రతియేటా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అనాథ పిల్లలకు, వృద్ధులకు చేయూత నిస్తున్నామని తెలిపారు. విల్లా సభ్యులందరీ సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.బాలాపూర్ వినాయకుడి లడ్డుకు రికార్డుస్థాయి ధర పలికింది. శనివారం నిర్వహించిన వేలం పాటలో కర్మన్‌ఘాట్‌కు చెందిన స్టీల్‌వ్యాపారి, బిజెపి నేత లింగాల దశరథ్‌గౌడ్ రూ.35 లక్షలకు దక్కించుకున్నారు. బాలాపూర్ లడ్డు అంటే తనకు ఎంతో ఇష్టమని..వేలం పాటలో దక్కించుకున్న ఈ లడ్డును ప్రధాని నరేంద్రమోడికి అందజేస్తానని దశరథ్‌గౌడ్ తెలిపారు.కొత్తపేట్‌లో అనూహ్యంగా కేవలం 99 రూపాయలకే వినాయకుడి లడ్డును విద్యార్థి దక్కించుకోవడం విశేషం. కొత్తపేట్ ఏకదంత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డుకు లక్కీ డ్రా చేపట్టారు. ఈ డ్రాలో బిబిఏ చదువుతున్న సాక్షిత్‌గౌడ్ రూ.99కే 333 కేజీల లడ్డూను కైవసం చేసుకున్నారు. లక్షలు, కోట్ల రూపాయలు పలుకుతున్న వినాయకుడి లడ్డును కేవలం 99 రూపాయలకే దక్కించుకోవడం విశేషం.ఖానాపూర్‌లో రూ.14 లక్షలుగండిపేట్ మండల పరిధిలోని ఖానాపూర్‌లోని శ్రీ వరసిద్ది వినాయక లడ్డును రూ.14.01లక్షలకు మస్కూరి శంకరయ్య కుటుంబ సభ్యులు వేలంపాటలో దక్కించుకున్నారు.అత్తాపూర్‌లో రూ.12.51 లక్షలుఅత్తాపూర్‌లోని న్యూస్టార్స్ భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డును గుమ్మడి భూపాల్‌రెడ్డి కుటుంబం రూ.12.51లక్షలకు దక్కించుకున్నారు.

## గణేష్ నిమజ్జనం ఛాలెంజింగ్‌గా ఉంటుంది: సిపి

దేశంలోనే హైదరాబాద్ నగరం అత్యంత సున్నితమైన నగరమని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సిపి ఆనంద్ అన్నారు. నేషనల్ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 170మంది ట్రైనీ ఐపిఎస్‌లు టిజిఐసిసిసిలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్‌ను శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరంలో 10ఏళ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్నానని తెలిపారు. గణేష్ ఉత్సవాల బందోబస్తు నిర్వహించడం 13వ సారి అని, హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నాలుగోసారి అని తెలిపారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంత సున్నితమైన, విస్తారమైన నగరాల్లో ఒకటని, ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని, అందుకే పండుగల నిర్వహణ చాలా ముఖ్యమని తెలిపారు. ఈ ఏడాది నిమజ్జనం కోసం చివరి రోజున సుమారు 25,000 విగ్రహాలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఉత్సవంలో ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా భద్రత కల్పించడం చాలా ముఖ్యమని చెప్పారు.
గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబీ, బోనాలు, దసరా నవరాత్రులు, హనుమాన్ ర్యాలీ శ్రీరామనవమి ర్యాలీ వంటి పండుగల సందర్భంలో పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు. హైదరాబాద్ పోలీసులు తీసుకుంటున్న కార్యాచరణ ప్రణాళిక , సన్నాహాలు , వ్యూహాలు, ఇతర చర్యల గురించి ఒక పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఆన్‌లైన్ అనుమతి ఫారాలు, విగ్రహాలకు జియోట్యాగింగ్, డ్రోన్‌లు, యాప్‌లు, సీసీటీవీల వాడకం, , మల్టీ-ఏజెన్సీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ వంటి సాంకేతికతను పోలీసులు ఎలా వినియోగిస్తున్నారో తెలిపారు.కార్యక్రమంలో అకాడమి డిప్యూటీ డైరెక్టర్ రామ్ నివాస్ సేపట్, అసిస్టెంట్ డైరెక్టర్ కల్మేశ్వర్ సింగన్వార్, డిసిపి పుష్ప, తదితరులు పాల్గొన్నారు

## ఉత్తుత్తి ఉగ్రవాద బెదిరింపులు.. జ్యోతిష్కుడు అరెస్టు



లక్నో: ముంబైలోని గణేశ్ పండుగ సందర్భంగా మానవ బాంబు పేలుళ్లకు కుట్ర పన్నారని బెదిరింపు సందేశం వాట్సాప్‌లో పెట్టినందుకు నోయిడాలోని సెక్టార్-79లో ఉంటున్న 50 ఏళ్ల వ్యక్తిని ముంబై పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పాట్నాకు చెందిన అశ్విన్ కుమార్ సుప్రా గత ఐదు సంవత్సరాలుగా నోయిడాలోని సెక్టార్ 79లో నివసిస్తున్నాడు, జ్యోతిష్కుడు, వాస్తు సలహాదారుడిగా పనిచేస్తున్నాడు. లష్కరే జిహాదీకి చెందిన 14 మంది ఉగ్రవాదులు 400 కిలోల ఆర్‌డిఎక్స్‌తో 34 వాహనాల్లో ముంబైలోకి ప్రవేశించారని, కోటి మంది వరకు ప్రాణాలను బలిగొనే భారీ పేలుడుకు ప్రణాళిక వేస్తున్నారని నిందితుడు గురువారం రాత్రి ముంబై పోలీసులకు వాట్సాప్ సందేశం పంపాడు.ముంబై పోలీసులు ఈ కేసును క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. కాగా క్రైమ్ బ్రాంచ్ పోలీసులు దర్యాప్తు చేసి నోయిడాకు చెందిన అశ్విన్ కుమార్ దానిని పంపారని గుర్తించారు. అతడి మొబైల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని తమదైన పద్ధతిలో విచారించాక అతడు తనకు స్నేహితుడుగా మారిన శత్రువు బీహార్ వాసి ఫిరోజ్‌ను ఇరికించడానికే అలా చేశానని ఒప్పుకున్నాడు. ఫిరోజ్ పెట్టిన తప్పుడు కేసు కారణంగానే అశ్విన్ 2023లో పాట్నాలో మూడు నెలల జైలు శిక్ష అనుభవించాడని సమాచారం.

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 07 సెప్టెంబర్ 2025

## శ్రీరాంపురం ఎంపీ.యు.పి స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనసేన యువ నాయకుడు పిర్ల శివాజీ చేతుల మీదుగా ఉపాధ్యాయులకు పట్టు వస్త్రాలతో సన్మానం





తొలి సమయం కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6: కాకినాడ జిల్లా యు, కొత్తపల్లి మండలం ఈరోజు శ్రీరాంపురం గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జనసేన యువనాయకుడు పిర్ల శివాజీ, చేతుల మీదుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు పట్టు వస్త్రాలు ఇచ్చి సాల్వతో సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులకు కొత్త ఆలోచన భావంతో తల్లిదండ్రుల తర్వాత మరో గురువు ఎవరైనా ఉన్నారు అంటే అది ఒక ఉపాధ్యాయుడు మాత్రమే నడక నేర్పింది తల్లిదండ్రులైతే విద్యాభ్యాసం నేర్పించి సమాజంలో ఉన్నతమైన శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయుడు ఒక్కరే అలాంటి ఉపాధ్యాయులను మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి ఆలోచనలతో ముందుకెళుతున్నారు అంతటివారితో మేము పాలుపంచుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, తోటి ఉపాధ్యాయులు, జనసేన యూత్ సభ్యులు, పిర్ల సత్తిబాబు, పిర్ల రాము, నాగల సతీష్, నా గళ్ళ వెంకటరమణ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## జాతీయ ఉత్తమ అవార్డుకు ఎంపికైన, ఉపాధ్యాయుడు ఉమా శంకర్ వరప్రసాద్ ప్రత్యేక కథనం




తొలి సమయం కాకినాడ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 6: ఉపాధ్యాయ వృత్తిలో ఎటువంటి కరవశం లేకుండా సమయ భావనతో పిల్లలకు విద్యను అందించటంలో ఆయనకు ఆయనే సాటి అందువలనేమో ఆయనకు తెలియకుండానే ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత పురస్కారం దక్కించింది, ఇలాంటి ఉపాధ్యాయులు ప్రతి స్కూల్లో ఉన్నట్లయితే ఆ పాఠశాలలే దేవాలయాలుగా మారిపోతాయని చెప్పుకోవచ్చు పిల్లలకు విద్యను నేర్పడమే కాకుండా, కల్చరల్ ఆక్టివిటీస్ తో పాటుగా, కటికి పేదవాళ్లను గుర్తించి ఆయన వంతు సాయంగా ప్రజాసేవ చేయడంలో ఆయన ఆయనే సాటని చెప్పుకోవచ్చు ఇలాంటి ఉపాధ్యాయులు ప్రతి పాఠశాలలో ఉండాలని కోరుకుందాం

## శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహ్మద్ ప్రవక్త శాసనసభ్యులు వనమాడి కొండబాబు



తొలి సమయం కాకినాడ ప్రతినిధి సెప్టెంబర్ 5:యావత్తు మానవాళికి శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహనీయులు మహ్మద్ ప్రవక్త గారిని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకుని కాకినాడ నగరంలో ముస్లింలు శుక్రవారం ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకను శాంతి ర్యాలీ ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన నగరంలో జే.రామారావుపేట నుంచి ఉదయం 7 గంటలకు నుంచి వేలాది మంది ముస్లింలు ఈద్ మిలాద్ నబీ ర్యాలీలతో కల్పనా సెంటర్ వద్దకు చేరుకున్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు మీలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడతూ యావత్తు మానవాళికి శాంతి, ప్రేమ, ఐక్యత, సామరస్యాలను బోధించిన మహనీయులు మహ్మద్ ప్రవక్త గారిని, ఇస్లాం శాంతిని బోధిస్తుందని, ముహ్మద్ ప్రవక్త అందించిన శాంతి సందేశం ప్రపంచ మానవాళికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, ముస్లిం నాయకులు %వీణ% ఖాన్, %హీూ% తాజద్దీన్, %ాఖ% రహీమ్, %వీణ% అన్సర్, %హీూ% సయిద్, అశ్రీఫ్ అలీ, సయిద్ ఆలీ, అన్వర్, మొహిద్దీన్, మొహమ్మద్, కస్మూర్, పైసల్, జారు, కరీముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# "లంబాడాల చెరనుండి విముక్తి"కోసం

# అధివాసీ 9 తెగలు ఐక్యం కావాలి

"ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలగించే వరకు 9తెగల ఆదివాసీలు అనివార్యంగా ఐక్యం కావాలని ఆదివాసి9 తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మ ప్రచారక్ చుంచు రామకృష్ణ ఆదివాసీలకు పిలుపు నిచ్చారు .ఆదిలాబాద్ జిల్లాలోని స్వర్గీయ సిడం శంభు దాదా పవిత్ర భూమి, ఉట్నూరు మత్తడి గూడలో ఆదివాసి అస్తిత్వం కోసం సమాలోచనలో భాగంగాబిజిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రామకృష్ణ మాట్లాడుతూ.. ఆదివాసీల బ్రతుకులు ప్రశ్నార్థకమవుతున్న సమయంలో ఆధార్ సొసైటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు మెట్లు ఎక్కడాన్ని జీర్ణించుకోలేని లంబాడాలు ఆదివాసి ప్రజా ప్రతినిధులు సోయం బాబూరావు. తెల్లం వెంకట్రావులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దిష్టిబొమ్మల దహనానికి పూనుకున్నారని అన్నారు, సుప్రీం కోర్టులో మనం గెలుస్తున్నామన్న నిజాన్ని గమనించిన లంబాడాలు హైరానా పడుతూ ముఖ్యమంత్రి దగ్గర కూర్చొని లాబీలకు తెరతీస్తున్నారని అన్నారు"

- "200సంవత్సరాల బ్రిటీష్ ప్రభుత్వం నుండి దేశానికి స్వతంత్ర్యం రావడానికి, ఆంధ్ర వలస పాలన నుండి తెలంగాణ రాష్ట్ర సాధానోధ్యమానికి మన ఆదివాసీ యోధులే స్ఫూర్తి గా నిలిచారు
- లంబాడాలు అబద్దాలతో ఇంకా ఎస్టీ జాబితాలో కొనసాగాలని చేస్తున్న కుట్రలు సాగనియ్యొద్దు
- సైబర్ నేరాలు, ఆర్థికనేరాలు, పేపర్ లీకేజీలు ఎక్కడ ఎటువంటి కుంభకోణాల లాంటి ఘటనలు జరిగినా వాటి మూలాలు ఎక్కడివో అందరికీ తెలిసిందే...
- ఆదివాసి 9 తెగల ఆదివాసీ సమన్వయ కర్త, కోయ పుణ్యం ధర్మ ప్రచారక్ కోయ చుంచు రామకృష్ణ







**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ / అదిలాబాద్ / ఉట్నూరు సెప్టెంబర్ 6:** రాష్ట్రంలోనూ దేశంలోనూ జరిగే ఆర్థిక అరాచకాలు, సైబర్ నేరాలు, పేపర్ లేకేజీలు తప్పుడు సర్టిఫికెట్స్ తో పదవులు కొట్టేయడం లాంటి అన్ని మూలాల్లో వలస లంబాడాలు ఉన్నారని ఆరోపించారు. భారతదేశానికి స్వాతంత్రం రావడానికి, ఆరు దశాబ్దాలుగా సాగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆదివాసి యోధులు, కొమురం భీం, బిర్సా ముండా, రాంజీ గోండు, సోయం గంగులు, తంతియ బిల్లు, బాబా టిల్కా మాజీ, రాణి దుర్గావతిలు, స్ఫూర్తి గా నిలిచారని అన్నారు. లంబాడాలు ఆదివాసీలు అన్నదమ్ముల వలే కలిసి ఎప్పుడూ ఉండలేదని, నిరంతరం లంబాడాల దోపిడీకి గురవుతున్నామని, చివరికి ఆదివాసీల అస్తిత్వమే ప్రశ్నార్ధకంగా మారుతుందని నిప్పులు చెరుగుతూ ఆరోపణలు చేసారు. 10లక్షల ఆదివాసీలం 10కోట్ల కు సమానం అన్నారు. దేశం లో 12కోట్ల ఆదివాసీలు ఉన్నారని అన్నారు హైమాన్ డార్ఫ్ అనే మానవ శాస్త్రవేత్త మన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాల పై ఆధారాల తో సహా చెప్పుతూ ఆదివాసీ లను 9తెగలుగా గుర్తించి ఇండో ద్రావిడులు అన్నారని అన్నారు.

లంబాడాలు వ్యాపారం చేసుకునే సంచార తెగలు లేదా ఇండోఆర్యులు గా గుర్తించారని, ఆఫ్ఘనిస్తాన్ నుండి వలస వచ్చారని ఇటీవల స్కాలర్స్ ప్రూఫ్ చేస్తున్నారని, అన్నారు. న్యాయ పోరాటం, ప్రజా పోరాటం రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. తుడుండెబ్బ జిల్లా అధ్యక్షుడు గోడాం గణేష్ మాట్లాడుతూ డిసెంబర్ 9న జరిగే ఛలో రాజభవన్ జయ ప్రధం చెయ్యాలని, దానికంటే ముందు ఉమ్మడి ఖమ్మం , వరంగల్,ఆదిలాబాద్ జిల్లాల్లో సన్నాహక సభలు ఉంటాయని, యావత్ ఆదివాసీ సమాజం సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు.

రాయి సెంటర్ పటేల్లు, సార్మడి లు, జిల్లా సార్మడి ఆధార్ సొసైటీ చేసే న్యాయ పోరాటానికి బాసటగా ఉండాలని కొరారు ఈ కార్యక్రమం లో ఆధార్ సొసైటీ నాయకులు మెట్ల పాపయ్య, జె జె రాంబాబు,పోడియం బాలరాజు, తెల్లం వెంకటేశ్వర్లు, AEWCA జిల్లా నాయకులు కనక రామారావు, తుడం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కోట్నాక విజయ్, సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రామారావు,మెస్రం శేఖర్ బాబు, పెందుర్ ప్రభాకర్ , పుర్క బాపురావు లతో పాటు అనేక మండలాల నుండి సర్మేడి లు, పటేళు ,, దేవర్లు, మహాజనులు పాల్గొన్నారు.

## చలపతిరావు మాస్టారు సత్కరించిన బిజెపి నాయకులు.





తొలి సమయం యు కొత్తపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 5: శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కొత్తపల్లి బిజెపి మండల అధ్యక్షుడు పంపన శేషు వారి ఆధ్వర్యంలో. మచ్చిగంటి వెంకట చలపతి రావు నీ, పడగ నరసింహారావు వరికి సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు పంపన శేషు మాట్లాడుతూ . ఉపాధ్యాయుల వల్లే ఎంతటి రాజకీయ నాయకులైన , అధికారులైన, మొదలకు ప్రతి ఒక్కరు ఉపాధ్యాయుల చెప్పే చదువు నుంచే ముందుకు వస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రమణం సుబ్రహ్మణ్యం, సిద్ధి రామ్మోహన్ రావు , కడియాల రామానుజన్ , మేటసాని వరలక్ష్మి నారాయణ , గౌరీ శంకర్ , డివిఎస్ రాజు , మోహన్ రావు , తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీ జాబితా నుంచి లంబాడాలను తొలగించే విషయం లో బీజేపీ... బీఆర్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలని లి ఎమ్మెల్యే డా. మురళీ నాయక్.



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 5 2025:నేడు మహబూబాబాద్ పట్టణ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ.... భద్రాచలం ఉట్నూరు లలో బీ.ఈ.డీ కళాశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రిని సీ.ఎం రేవంత్ రెడ్డి ని సోయం బాబు... ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కలసి విజ్ఞప్తి చేశారని, దీనికి బీజేపీ.. బి.ఆర్.ఎస్ నేతలు ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించే కుట్రలకు పాల్పడుతున్నారని అసత్య ప్రచారం చేస్తూ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నారని,వారి మాటలను నమ్మవద్దన్నారు. కోయ,గోండులు,లంబాడాలను విచ్చిన్న%శీ%చేసేందుకు చూస్తున్నారని ఆరోపించారు. మేము అన్నదమ్ముల వలే కలసి ఉంటామన్నారు. ఎస్టీ జాబితా నుంచి లంబాడా లను తొలగించాలని సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు సుప్రీం కోర్టులో పీటిషన్ దాఖాలు చేశారాని సుప్రీంకోర్టు ధర్మాసనానికి పూర్తి వివరాలతో రిజాయి%శీ%డర్ దాఖలు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందన్నారు. వారిద్దరూ మా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారేనని , వారిద్దరితో కేసును ఉపహసంహరించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

యూరియా కొరుత అన్ని రాష్ట్రాలలో ఉందని,నాగార్జున యూరియా మేనేజ్మెంట్ మారడం వల్ల రామగుండంలో యూరియా ఉత్పత్తి చేయకపోవడం చైనా నుంచి దిగుమతి కాక రష్యా ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం కారణంగా యూరియా కొరత ఏర్పడిందన్నారు. త్వరలోనే యూరియా సమస్య తీరిపోతుందని రైతుల ఆందోళన చెందవద్దన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీల్ ,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణ, ఎడ్ల రమేష్, దిలీప్, ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్, సిద్దు మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కటకం నరేంద్రాచారి



తొలి సమయం వనపర్తి సెప్టెంబర్ (6): గోపాలపేట మండలంలోని ఏదుట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆంగ్ల ఉపాధ్యాయుడి గా విధులు నిర్వహిస్తున్న కటకం నరేంద్రా చారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ ఆవార్డు అందుకున్నారు. శనివారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘాని చేతుల మీదుగా ఆయన అవార్డును స్వీకరించారు. దీంతో ఆయనకు కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణాచారి, సహ ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, శ్రీనివాసులు,తో పాటు పలువురు అభినందనలు తెలిపారు.




తొలి సమయం వనపర్తి సెప్టెంబర్ 06 వనపర్తి జిల్లా కొత్తకోట మండలం పాలెం గ్రామ శివారు చిన్న బ్రిడ్జి వద్ద రోడ్డు ప్రమాదం., వెనకనుంచి స్కూటీని ఢీకొట్టిన డీసీఎం., స్కూటీ నడుపుతున్న రామనంతపురం గ్రామానికి చెందిన వడ్డే కొండన్నకు తీవ్ర గాయాలు. ,ఆస్పత్రికి తరలింపు..



వనపర్తి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ దగ్గర ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం ఉన్న గల్ల బుడ్డిని బీఆర్ఎస్ పార్టీ 24 వార్డు ఇన్చార్జి వజ్రాల రమేష్ 6016/- రూపాయల కు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అందరివాడు మన హనుమంతు

### జర్నలిస్ట్ డే వేడుకల్లో దక్కిన కితాబు


తొలిసమయం బూర్గంపాడు సెప్టెంబర్ 06 : గల్లీ నుంచి జిల్లా దాకా ఆయన అంటే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదేమో... ఎందుకంటే ఆయన దయా గుణం, జాలిపడే తత్వం.... పరోపకారిగా అందరికీ సుపరిచితుడయ్యాడు... అందుకే అయ్యాడు అందరివాడు... మన హనుమంతు.... ఇంతకీ ఈయన చేసిన సేవలు వెలకట్టలేనివని చెప్పాలి... ఆయన తోటి ప్రజల అవసరాలను తీర్చేలా దారి చూపడం ఆయన నైజం. త్రికరణ శుద్ధితో మనం ఏదైతే చేస్తామో దానికి ఫలితం రెట్టింపు లభిస్తుందని ఎన్నో ఉదాహరణలున్నాయి. పేద ప్రజలకు ఆపద్భాంధవుడిలా ఆయన వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను దగ్గరుండి పరిష్కార మార్గం చూపారని కొనియాడారు. రేషన్ కార్డు రాక, పెన్షన్లు రాక, ఇంకా తదితర సమస్యలను తన కలం ద్వారా పత్రికల్లో రాసి వారికి సన్నిహితుడయ్యాడు. అందుకే ఆయన్ను శనివారం జర్నలిస్ట్ డే వేడుకల్లో ప్రాధాన్యతనిస్తూ తోటి విలేఖర్లతో సహా మండల పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు హాజరై శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలను బూర్గంపాడు సీనియర్ ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో బూర్గంపాడు ప్రెస్ క్లబ్ మీడియా వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు చెన్నం హనుమంత్, సెక్రెటరీ ఎడారి శివ కు ఇంగువ రమేష్, మాజీ సర్పంచ్ పోతిరెడ్డి వెంకటరెడ్డి, బెజ్జం వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్టీవో సంఘం వెంకట పుల్లయ్య, మండల ఎస్సై మేడ ప్రసాద్, ఎంపీడివో జమీల రెడ్డి, సారపాక ఈవో మహేష్, మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జలగం జగదీష్, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శీను, ఇరవైండి మాజీ ఎంపీటీసీ వల్లూరుపల్లి వంశీకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూర్గంపాడు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటరెడ్డి, ఐటీసీ కాంట్రాక్టర్ ప్రెసిడెంట్ పాకాల దుర్గా ప్రసాద్, తెలుగు రాష్ట్రాల రోటరీ క్లబ్ గవర్నర్, అంతర్జాతీయ గాంధీ పథం జాతీయ అధ్యక్షుడు బూసిరెడ్డి శంకర్ రెడ్డి తదితరులు హాజరై విలేకరులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో





ప్రెసిడెంట్ చెన్నం హనుమంతరావు, ఎడారి శివ, డి రవి కుమార్, ఋషి కుమార్ నాయుడు, సోము రాజేష్ రెడ్డి, బి భరత్ కుమార్, ఎం లక్ష్మణ్, ఎన్ జీవన్ కుమార్, ఎస్ సాయి కౌశిక్, సాలయ్య, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డా. సామల శశిధర్ రెడ్డి




తొలి సమయం వరంగల్ సెప్టెంబర్ 6: వరంగల్ జిల్లా ఎస్సార్ నగర్ ప్రాంతంలోని మణికంఠ కాలనీలో గల శ్రీ సాయి విజ్ఞాన భారతి హై స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మరియు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద చేతుల మీదుగా అందుకున్నట్లు శ్రీ సాయి విజ్ఞాన భారతి హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉర్సు గుట్ట ప్రాంతంలోని ఆకుతోట కన్వెన్షన్ హాల్ నందు జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ అవార్డుల ప్రధానోత్సవం లో పాల్గొని అవార్డును స్వీకరించినట్లు ఆయన తెలిపారు వరంగల్ జిల్లా విద్యాశాఖ .నాకు ఈ అవార్డును ఇవ్వడం పట్ల మరింత భాధ్యత పెరిగిందని, అందుకు తగిన విధంగా విద్యార్థుల అభివృద్ధి కొరకు పాటుపడతానని తెలియజేశారు. నాకు సహకరించిన ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎన్ రమేష్ రావు గారికి, జిల్లా అధ్యక్షులు చల్లా నాగార్జున రెడ్డి గారికి, కార్యదర్శి భాషెట్టి వెంకన్న గారికి ట్రస్మా మరియు వడుప్సా,వరంగల్ డివిజన్ కమిటీ నాయకులకు,జిల్లావ్యాప్తంగా ఉన్న తోటి పాఠశాలల కరస్పాండెంట్ మిత్రులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శశిధర్ రెడ్డి తెలిపారు.

## తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలి




**మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్**

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 6 2025: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ .ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యం అని పేర్కొన్నారు.మహబూబాబాద్ లో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల కోసం 70 ఎకరాలు స్థలం కేటాయించడం జరిగింది.అన్ని వసతులతో కొత్త భవనం నిర్మించబోతున్నామని తెలిపారు. హాస్టల్లో విద్యార్థుల కష్టాలు తెలుసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,విద్యార్థినీ విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు.గత పదేళ్లుగా నిర్లక్ష్యంగా మారిన విద్యలో మార్పు తీసుకువచ్చి, పేద విద్యార్థులకు మంచి విద్యను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగి తల్లిదండ్రుల ఆశాయలను నెరవేర్చాలన్నారు. బలరాం నాయక్ కూడా వారు చదువుకున్న సమయంలో హాస్టల్లో చదువుకుంటూ ఎన్నో కష్టాలు వచ్చిన వారు చదువుపైనే దృష్టి పెట్టారన్నారు. కావున విద్యార్థిని విద్యార్థులు ఎన్ని కష్టాలు వచ్చినా విద్య మీద దృష్టి పెట్టాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ,జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్ , జేఎన్టీయూహెచ్ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ బి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులుగా విద్యార్థులు




తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 06.పట్టణంలోని మార్గదర్శిని పాఠశాలలో టీచర్స్ డే ని పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారారు. సెప్టెంబర్ 5 టీచర్స్ డే సెలవు రావడంతో శనివారం పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలను గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ అనుభవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో గురుపూజోత్సవాన్ని నిర్వహించి తమకు విద్యాబుద్ధులు నేర్పుతున్న ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్గదర్శన హైస్కూల్ ప్రిన్సిపల్ యాదగిరి రాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయుల వేల కట్టలేనిదని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా మారి విద్యార్థులకు విద్యాబోధన చేస్తారన్నారు. ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరు గౌరవించాలని తెలిపారు.

# చెన్నై తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో "బతుకమ్మ" మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్



తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 6: చెన్నై తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో చెన్నై నగరంలో జరగబోయే తెలంగాణ ప్రజాసాంస్కృతిక పండుగ"బతుకమ్మ"లో తెలంగాణ ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.తెలంగాణ సంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతిని ప్రతిబింబించే ఈ పండుగకు డాక్టర్ రామచంద్రనాయక్ గారి సమక్షం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందని సంఘం పేర్కొంది. చెన్నై తెలంగాణ సంఘం ప్రతినిధి బృందం నేడు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి, చెన్నై బతుకమ్మ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేసింది.ప్రతి సంవత్సరం చెన్నై తెలంగాణ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను అత్యంత ఉత్సాహభరితంగా, వైభవంగా నిర్వహిస్తూ వస్తోంది. చెన్నైలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలకు ఆత్మీయత, సాంస్కృతిక అనుబంధాన్ని పునరుద్ధరించడమే కాకుండా, ఈ వేడుక తెలంగాణ సంస్కృతికి అద్దం పడుతోంది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు మరియు సభ్యులు మాట్లాడుతూ:"బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మీయతకు ప్రతీక. ఈసారి చెన్నైలో జరుగబోయే వేడుకల్లో డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారి పాల్గొనడం మాకు గర్వకారణ

# మరో 20 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుంది

**వనపర్తిని టాప్ 10లో నిలబెడుదాం**

**ప్రతి కార్యకర్త ఓ సోషల్ మీడియా వారియర్ గా పనిచేద్దాం**

**పాత, కొత్త బేదం లేదు అందరిది ఒకటే నినాదం జై కాంగ్రెస్**

**20 నెలల్లో 1759 కో ట్ల రూపాయల అభివృద్ధి**

**వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడిన శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు**



తొలి సమయం వనపర్తి సెప్టెంబర్ 06 మరో 20 సంవత్సరాలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలో ఉంటుందని గ్రామాల్లో, మండలాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికి చేర్చేందుకు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారుశనివారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నాయకుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారూకాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ ఒకే నినాదంతో జై కాంగ్రెస్ అంటూ పనిచేయాలని ఆయన సూచించారురానున్న రోజుల్లో వనపర్తి నియోజకవర్గం విద్యాపరంగా వైద్యం పరంగా వ్యవసాయపరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందబోతోందని ఆయన పేర్కొన్నారువనపర్తి నియోజకవర్గానికి 6 కొత్త సింగిల్ విండోలు, 2 కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డులు, రాబోతున్నాయని ఈ సందర్భంగా ఇంకొంచమందికి రాజకీయపరమైన పదవులు వస్తాయని ఎమ్మెల్యే తెలిపారువిద్యాపరంగా త్వరలోనే వనపర్తికి కేంద్రీయ విద్యాలయం, నవోదయ, వెటర్నరీ కళాశాల, అనుసంధానంగా ఏడు వెటర్నరీ ఆసుపత్రులు, స్పోర్ట్స్ స్కూల్, టర్ఫు హాకీ మైదానం, స్విమ్మింగ్ పూల్, అనుసంధానంగా జిమ్ము, పాలిటెక్నిక్ కళాశాల పునరుద్ధరణ, హాం ప్రాజెక్టు ద్వారా రహదారుల బలోపేతం, చేయబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు
కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు వనపర్తి నియోజకవర్గంలో 1759 ఓట్ల రూపాయల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టమని ఎమ్మెల్యే తెలిపారు
గత పదేళ్ల పాలనలో కేవలం జీవోలకే పరిమితమయ్యారు కానీ నిధులు మంజూరు చేయలేదన్నారురానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని సూచించారు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని, తాను ఎక్కడ మాట తప్పే ప్రసక్తే ఉండదని ఎమ్మెల్యే అన్నారు

నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ ఓ సోషల్ మీడియా వారియర్ గా పని చేయాలని మనం చేసే చిన్న పనినైన ప్రజలకు తెలిసేలా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఎమ్మెల్యే సూచించారు

కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి, %జూఎ౨% సభ్యులు శంకర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సాదుల రామ నర్సమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎంపీ పోరిక బలరాం నాయక్





తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 06:మహబూబాబాద్ పట్టణ కేంద్రానికి చెందిన %జూవీ% జిల్లా పార్టీ కార్యదర్శి సాదుల శ్రీనివాసు మాతృమూర్తి సాదుల రామ నర్సమ్మ అనారోగ్యంతో మరణించగావారి భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పరామర్శించారు వారితో పాటు, ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ గారు,డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# అభివృద్ధిలో ఆదర్శం కొత్తగూడెం నియోజకవర్గం : ఎమ్మెల్యే కూనంనేని





**16.05 కోట్లు మంజూరుతో గ్రామీణ రహదారులకు మహర్దశ**

**5.90కిలోమీటర్ల మేర రహదారులు, 5 హైలెవల్ వంతెనల నిర్మాణానికి కృషి**

తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 06 : పల్లె రహదారులను అభివృద్ధి చేయడంలో, ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనలో కొత్తగూడెం నియోజకవర్గం ఆదర్శమని, వివిధ పథకాలలో మంజూరైన నిధులతో ఇప్పటికే గ్రామీణ అనుసంధాన రోడ్లు, ప్రధాన రహదారులు పూర్తిచేశామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జర్నలిస్టు డే సందర్భంగా శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి, పాత్రికేయులను శాలువాలతో సన్మానించారు. అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామీణ రహదారులు, పట్టణ అంతర్గత రహదారులు, వంతెనల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖా ద్వారా నియోజకవర్గంలో ఐదు హైలెవల్ వంతెనలు, 5.90 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు లభించాయని, ఇందుకోసం రూ.16.05కోట్ల నిధులు మంజూరయ్యాని తెలిపారు. ఈ నిధులతో లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని పెద్దతండా - మాన్యతండా మధ్య రూ.1.80కోట్ల వ్యయం హైలెవల్ వంతెన, హేమచంద్రాపురం - అనిశెట్టిపల్లి వరకు రెండు కిలోమీటర్ల మేర బిటి రోడ్డు, హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, చుంచుపల్లి - చిట్టిరామవరం వరకు 2.70కిలోమీటర్ల మేర బిటి రోడ్డు, హైలెవల్ వంతెన, పాతకొత్తగూడెం బైపాస్ - పెనుబల్లి మధ్య హైలెవల్ వంతెన, సుజాతనగర్ మండల పరిధిలోని సీతంపేట-అంజనాపురం వరకు 1.20బిటి రోడ్డు, హైలెవల్ వంతెన వంతెన నిర్మాణం చేపడతామని, త్వరలో పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విలేకర్ల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సేవలు మరువ లేనివి..!!

## సీనియర్ జర్నలిస్టులను సత్కరించిన ప్రెస్ క్లబ్ సభ్యులు



తొలిసమయం జూలూరుపాడు, సెప్టెంబర్ 06 : ప్రతిక్షణం సమాజ సేవలో ముందుండే జర్నలిస్టుల సేవలు మరువలేనివని జూలూరుపాడు సీనియర్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ పాత్రికేయులు చాపలమడుగు నరసింహారావు అన్నారు. శనివారం జర్నలిస్టు డే' ను పురస్కరించుకుని జూలూరుపాడు సీనియర్ జర్నలిస్టులు. పెండ్యాల విజయభాస్కర్, గుండా సత్యనారాయణ, బాపట్ల మురళి కి సీనియర్స్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుతుండే వ్యక్తులు జర్నలిస్టులని, జర్నలిస్టుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చాపలమడుగు నరసింహారావు, ఉపాధ్యక్షులు తంబర్ల పుల్లారావు, కోశాధికారి షేక్ బుడెన్ పాషా, సంయుక్త కార్యదర్శి నల్లగట్ల దిలీప్ కుమార్, గౌరవాధ్యక్షులు గుండా సత్యనారాయణ, సంఘం నాగరాజు, గౌరవ సలహాదారులు పెండ్యాల విజయభాస్కర్, బండి సత్యనారాయణ, బాపట్ల మురళి, అన్నవరపు జశ్వంత్, కాశిమళ్ళ సురేష్, గోగుల వెంకటేశ్వర్లు, భూక్యా రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బండ్లగూడ కీర్తి రెడ్డి విల్లాస్ లో గణపతి లడ్డు రికార్డు స్థాయిలో రూ,2, 35,95,000/-వేలం పాట పలికినది,



తొలి సమయం హైదరాబాద్ద్ సెప్టెంబర్ 06 2025: వినాయక చవితి ఉత్సవాల్లో లడ్డువేలానికి ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది, గణనాధుని చేతిలో నవరాత్రులు పూజలు అందుకున్న ఆ మహా ప్రసాదాన్ని సొంతం చేసుకుంటే తమకు శుభం కలుగుతుందని భోగభాగ్యా లు దక్కుతాయని భక్తుల నమ్మకం. దీంతో భక్తులు ఎంతైనా వెచ్చించి వేలంలో లడ్డూను దక్కించుకో వడానికి సిద్ధపడతారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ లోని బండ్లగూడ కీర్తి రిచ్మండ్ విల్లాస్‌లో శుక్రవారం రాత్రి జరిగిన వేలం పాట గత రికార్డులను బ్రేక్ చేసింది. ఎవరూ ఊహించలేని రీతిలో ఏకంగా రూ. 2 కోట్ల 31 లక్షల 95 వేలు పలికింది. ఈ భారీ మొత్తాన్ని వెచ్చించి భక్తులు లడ్డూను దక్కించుకున్నారు. దీంతో గతేడాది నమోదైన రూ. 1.87 కోట్ల రికార్డు బ్రేక్ అయ్యింది. కాగా బాలాపూర్ లడ్డూ వేలంపాట ప్రారంభమైంది గణేశ చతుర్థి ఉత్సవాల్లో అత్యంత ఆసక్తికరమైన సంఘటనలలో హైదరా బాద్‌లోని బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలం ఒకటి. ఈసారి కూడా బాలాపూర్ లడ్డూ భారీ ధరను దక్కించుకుంటుందన్న ఊహాగానాలు ఉన్నాయి. బాలాపూర్ లడ్డూ వేలం పాట ఇప్పటికే ప్రారంభ మైంది. మొత్తం 38 మంది వేలంపాట పాడుతున్నారు. గతేడాది సెప్టెంబర్ 17న జరిగిన వేలంలో బాలాపూర్ గణేశ్ లడ్డూ రూ.30.01 లక్షలకు రికార్డు స్థాయిలో వేలం వేశారు.

# ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



తొలి సమయం మరిపెడ సెప్టెంబర్ 6 2025:మరిపెడ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పి.హెచ్.ఎస్ 100 పడకల ఆసుపత్రిను ఈరోజు ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్శనలో ఆయన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, వైద్య సదుపాయాలు, పౌరసౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్ , డిహెచ్ఎంఓ రవీందర్ నాయక్ , స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రామ్ చంద్ర నాయక్ మాట్లాడుతూ , మరిపెడ మండల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆధునిక సదుపాయాలతో 100 పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నదని తెలిపారు. గ్రామీణ ప్రజలు చిన్న చిన్న వ్యాధుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అత్యవసర వైద్య సేవలు స్థానికంగానే అందేలా ఈ ఆసుపత్రి తోడ్పడుతుందని అన్నారు.మండల ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య సిబ్బంది మరింత కృషి చేయాలని సూచించిన శాసనసభ్యులు, రాబోయే రోజుల్లో మరిన్ని వసతులు, పరికరాలు, నిపుణులైన వైద్యులను నియమించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజల ఆరోగ్య రక్షణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని, ఈ ఆసుపత్రి ప్రారంభమైతే మరిపెడ మండలంతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు కూడా విశేషంగా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

